కర్నూలు | నంద్యాల
వార్త
26 జూలై, 2024 శుక్రవారం పేజీలు 4

జిల్లా నైపుణ్యాభివృద్ధి ప్రణాళికను రూపొందించండి : జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా

కర్నూలు, జూలై 25, ప్రభాతవార్తః

జిల్లాలో యువతకు ఉపాధి కల్పించేదిశగా జిల్లా నైపుణ్యాభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా సంబంధిత అధికారులను అదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లా కలెక్టరు డిస్ట్రిక్టు స్కిల్ డెవలప్‌మెంట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర ్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలోనిరుద్యోగ యువతకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించి వారికి ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. ముఖ్యంగా కరువు మండలాల్లో యాస్పిరేషన్ బ్లాకులలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టరు అదేశించారు. జిల్లాలో డిమాండ్ ఉన్న కోర్సులను గుర్తించాలని పరిశ్రమలు, ఎంప్లాయిమెంట్, డిఆర్‌డిఏ అధికారులను అదేశించారు.

జిల్లాలో పదవతరగతి, ఇంటర్, డిగ్రీ ఇంజనీరింగ్ కోర్సులు చేసిన వారిని గురి ్తించి వారికి అవసరమైన నైపుణ్య శిక్షణాకార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టరు అదేశించారు. జిల్లాలో నైపుణ్యశిక్షణకు సంబంధించిన యాప్‌ను డెవలప్ చేసి కంపెనీలు, వ్యాపార సంస్థలు పారిశ్రామిక సంస్థలతో అనుసంధానం చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టరు అధికారులను అదేశించారు. సమావేశంలో డిస్ట్రిక్ స్కిల్ కమిటీ మీటింగ్ కన్వీనర్, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టరు సలీం బాషా, మెప్మా పిడి నాగశివలీలా, డిస్ట్రిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసరు దీప్తి, ఇండస్ట్రీస్ జిఎం మారుతిప్రసాద్, అడిషనల్ మున్సిపల్ కమిషనరు రామలింగేశ్వర్, సెట్కూరు సిఈఓ రమణ, డిఈఓ శామ్యుల్,తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం రిజర్వయర్‌కు.. పరుగున వస్తున్న కృష్ణమ్మ

: రెండు లక్షల యభైనాలుగు వేలకు పెరిగిన వరద నీరు

శ్రీశైలంప్రాజేక్టు,జులై25,ప్రభాతావార్త

కృష్ణమ్మ పరుగుపరుగున శ్రీవైలం డ్యాంకు తరుముకు వస్తుంది.ఎగువన ఉన్నా జలాశయాలు నిండుకుండలను తలపిస్తూ సాగిపోదాం రా మల్లన్న సిగకు అన్నట్లుగా వడివడిగా ముందుకు దూసుకు వస్తుంది.వాగులు,వంకలు,సెలఏటి గట్లను సైతం ఒక్కటిగా చేసుకుంటూ నీలం సాగర డ్యాంకు వచ్చిచేరుతుంది.పరుగులిడుతున్న కృష్ణమ్మ తమ వంపుసోంపులను పరిచయం చేసుకుంటూ వస్తూ చూపరులను కట్టిపడేస్తుంది. జలశయాల క్రస్ట్‌గేట్ల నుండి జాలువారుతున్న అందాలను సందర్శకులు తనివితీరా ఆశ్వదిస్తున్నారు.రోజురోజుకు శ్రీశైలంకు అత్యధిక క్యూసేక్యుల నీరు వచ్చిచేరుతున్న నీటితో జలకళను సంతరించుకోని కొత్త పుంతలు తోక్కుతుంది. జూరాల ప్రాజెక్టుకు అత్యధిక కూసేక్యుల నీరు వచ్చిచేరుతుండడంతో గరిష్టస్థాయి నీటినిల్వలను మొయింటినేన్స్ చెసుకుంటూ జలాశయం ఇంజనీర్లు మిగులు నీటిని క్రస్ట్‌గేట్లను తెరచి దిగువ శ్రీశైలం రిజర్వయర్‌కు నీటిని విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా వరద నీటిని విధ్యుత్ ఉత్పత్తికి వాడుకుంటూ నీటిని విడుదల చేయడం జరుగుతుంది.పరుగు పరుగునా సాగి వస్తున్న వరద నీటి జలతాకిడి శ్రీశైలం రిజర్వయర్‌లో సందడి చేస్తుంది.ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్ నీటిమట్టం గురువారం సాయంత్రం 6 గంటల సమయానికి 855.20 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 92.4860 టియంసిలుగా నమొదు అయింది.అదే విధంగా ఎగువన ఉన్నా జూరాల ప్రాజెక్టు క్రస్ట్‌గేట్ల స్పిల్‌వే గుండా 2,29,908 క్యూసేక్యుల నీరు,విధ్యుత్ ఉత్పత్తి ద్వారా 22,697 క్యూసేక్యుల నీరు, సుంకేసుల నుండి 2095 క్యూసేక్యుల నీరు మొత్తం 2,54,700 క్యూసేక్యుల వరద నీరు శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరుతుంది.శ్రీశైలం నీలంసాగర్ డ్యాం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంది.శ్రీశైలం రెండవ జలవిధ్యుత్ కే ంద్రం నుండి ఉత్పత్తి అనంతరం 31,784 క్యూసేక్యుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది.శ్రీశైలం జలాశయంకు మరో 30 అడుగుల నీరు వచ్చిచేరితే డ్యాం నీటిమట్టం గరిష్టస్థాయికి చేరుకుంటుంది.

ఉప్పొంగిన.. తుంగభద్రమ్మ..!

- 28గేట్ల ద్వారా నదికి నీరు విడుదల

హోళగుంద,జూలై 25,ప్రభాతవార్త

కర్ణాటక ప్రాంతంలోని హోస్పేట్ పట్టణంలోని పరిసర ప్రాంతాల్లో నిర్మించిన తుంగభద్ర జలాశయానికి భారీగా వరదనీరు వచ్చిచేరడంతో గురువారం 2అడుగుల మేర 20గేట్ల ద్వారా,8గేట్లు ఒక అడుగు మేర ఎత్తి నదికి నీరు విడుదల చేసినట్లు తుంగభద్ర డ్యాం అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎగువన కురుస్తున్న శివమొగ్గ, అగుంబే, కీర్తనహళ్లి, మలనాడు,చికుమంగళూరు తదితర ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు టిబి డ్యాంకు భారీగా నీరు వచ్చి చేరడంతో నదికి నీరు విడుదల చేశామన్నారు. తుంగభద్ర డ్యాంకు ఇన్‌ఫ్లో రోజురోజుకు పెరగడం వల్ల 1లక్ష క్యుసెక్కుల నుండి 1లక్ష50క్యుసెక్కుల వరకు ఔట్‌ఫ్లో మారవచ్చని ఇన్‌ఫ్లోను బట్టి ఏ సమయంలోనైనా పెంచవచ్చునని బోర్డు అధికారులు తెలిపారు. నది తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బోర్డు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. జలాశయం మొత్తం అడుగులు 1632.20అడుగులు కాగా 102.576టిఎంసిల నీరు ఉందని ఇన్‌ఫ్లో రూపంలో 81030క్యుసెక్కుల నీరు స్పీడ్ వే డిశ్చార్జ్ ద్వారా 71262క్యుసెక్కులు పెంచబడిందన్నారు. అలాగే ఈపిజితో సహా మొత్తం 75,774క్యుసెక్కుల నీరు నదికి విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుత లెవెల్ 1632.22 ఉండగా నిల్వ సామర్థ్యం 102.656టిఎంసిలు ఉందన్నారు. ఇన్‌ఫ్లో రూపంలో 109557క్యుసెక్కుల నీరు వస్తుందని అలాగే కెనాల్స్‌కు 7849క్యుసెక్కుల నీరు విడుదల చేశామని తెలిపారు. కావున నది తీర ప్రాంత ప్రజలు అప్రత్తంగా ఉండాలని సూచించారు. మూగజీవాలను నది వద్దకు తీసుకెళ్లరాదన్నారు.

స్పీకరును కలిసిన.. మంత్రి యన్‌యండి ఫరూక్

నంద్యాల, జూలై 25,ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్ర సబాపతి అయ్యన్న పా త్రుడును రాష్ట్ర మంత్రి యన్‌యండి ఫరూక్ గురువారము అసెంబ్లీ చాంబరులో చాంబరులో కలిశారు. ఫరూక్‌తో పాటు మాజీ కేంద్ర మంత్రిఅశోక్‌గజపతిరాజు, మరియు పలువురుమంత్రులు, ఎమ్మెయల్‌ఓలు స్పీకరును కలువడము జరిగ్దిఇ. ఇందులో రాష్ట్రంలో జరుగాలి ఓసన అబివృద్ది పనులపై పలు అంశాలపై అయనతో చర్చించినట్లు సమాచారము.

మంత్రి బిసిని కలిసిన.. నేషనల్ బ్యాంకు రీజనల్‌డైరెక్టర్లు

నంద్యాల, జూలై 25,ప్రభాతవార్తప్రతినిధి

రాష్ట్ర రోడ్డు భవనాలు పెట్టుబదులు మౌళిక శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి విజయవాడలో డివిమనార్‌హోటల నేషనల డెవలప్‌మెంటు రీజనల ఆఫీస్ డైరెక్టరుజనరల్ డాక్టరు డిజే పాండియన్ ,ప్రిన్సుపల్ ప్రొఫెసరు ఐఅర్ఓ గర్వీత్ సాహె, ప్రిన్సుపల ప్రోఫెసరు ఐఅర్ఓచల్లా కీర్తికుమారుల గురువారం మర్యాదపూర్వకముగా కలిసి అబినందనలు తెలిపారు. అనంతరం రాష్ట్రంలోని రోడ ్ల స్థితిగతులు నూతన రోడ్ల నిర్మాణము తదితర అంశాలపై రివ్యూసమావేషములో చర్చించడము జరిగింది. రోడ్డు భవనాల శాఖ ప్రిన్సుపల సెక్రటరీ కింతిలాల్దండే, ఇతర అదికారులు పాల్గొన్నారు.

రహదారులపై ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోండి

- జిల్లా కలెక్టరు

కర్నూలు, జూలై 25, ప్రభాతవార్తః

రహదారులపై ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు పి రజింత్‌బాషా సంబంధిత శాఖల అధికారులను అదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా రహదారి భద్రత సమావేశాన్ని కలెక్టరు నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ జి బిందుమాదవ్ పాల్గొన్నారు. ఈసందర ్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రహదారులపై 51 బ్లాక్ స్పాట్స్ గుర్తించడం జరిగిందని ఆ ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవే, ఆర్ అండ్ బి పంచాయి తీరాజ్ శాఖల అధికారులను కలెక్టరు అదేశించారు. అలాగే యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాలుగా గుర్ి ్తంచిన 52 ప్రాంతాల్లో కూడ ప్రమాదాలు నివారించేలా చర్యలు చేపట్టాలని కలెక్టరు అధికారులు అదేశించారు. జిల్లా ఎస్పీ బిందు మాదవ్ మాట్లాడుతూ నగరంలోని చాల చోట ్ల సిసి కెమెరాల్లో విజువల్స్ సరిగా కనబడడం లేదని దొంగతనాలను కనిపెట్టెందుకు సిసి కెమెరాల ఏర్పాటు అవసరమని తెలిపారు. రహదారులపై ప్రమాదాలకు సంబంధించిన పూర్తి వివరాలను అందిస్తామని ఎస్పీ పేర్కొన్నారు. ట్రాన్స్‌పోర్టు కమిషనరు శ్రీదర్ రహదారి భద్రత సమావేశానికి సంబంధించిన అజెండా అంశాలను పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో అదనపు మున్సిపల్ కమిషనరు రామలింగేశ్వర్, ఆర్‌అండ్‌బి ఎస్ఈ నాగరాజు, ఆర్టిసి ఆర్ఎం శ్రీనివాసులు, అదనపు డిఎంహెచ్ భాస్కర్, ట్రాఫిక్, పంచాయితీరాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అధిక సాంద్ర పద్ధతే అధిక లాభాలు

నందికొట్కూరు,జూలై 25,ప్రభాతవార్త:

వర్షాభావ పరిస్థితుల్లో అధిక సాంద్ర పద్ధతే అధిక లాభాలు ఇస్తుందని ఇందులో కనీసం ఎకరాకు ఎనిమిది నుండి పన్నెండు క్వింటాల దిగుబడి పొందగలమని సీనియర్ సైంటిస్ట్ మరియు హెడ్ డా.జి.ధనలక్ష్మి తెలిపారు. గురువారం స్తానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో కోరమాండల్ మరియు కృషి విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో అధిక సాంద్ర పద్ధతిలో పత్తి సాగుపై రైతులకు అవగాహన సదస్సు మరియు కృషి విజ్ఞాన కేంద్రాలు ఏర్పడి 50 సంవత్స రాలైన సంధర్భంగా స్వర్ణోత్స వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా సైంటిస్ట్ మాట్లాడుతు అధిక సాంద్ర పద్ధతిలో సాఉకు మధ్య దూరం 90సె.మీ. మరియు మొక్కకు మొక్కకు మధ్య దూరం 15 సె.మీ.గా నాటాలని తెలిపారు. వ్యవసాయంలో నూతన సాంకేతికను జిల్లాలోని రైతాంగానికి చేరవేయడానికి దేశంలో మొదటి కెవికె పుదుదచ్చేరి నందు 1974 మార్చి21లో తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం కిందఏర్పడి నేటికి 50 ఏళ్ళు అయినందున వేడుకలు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ప్రస్తుతం దేశంలో 731 కె.వి.కె.లు ఉన్నాయని భవిషత్తులో వాటి సంఖ్య వెయ్యికి పెంచే యోచనలో కేంద్ర ప్రభుత్వం ఉన్నట్లుగా వారు తెలిపారు. కె.వి.కె.శాస్త్రవేత్తలు రమణయ్య, సుధాకర్, బాలరాజు, రిగౌడ్, లక్ష్మిప్రియ, కోరమాండల్ జోనల్ మేనేజర్ గోవిందరావు, అగ్రోనామిస్ట్ శ్రీధర్‌రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ చిన్నకేశవులు, ఏడిఏ విజయశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంరైల్వే కనెక్టివిటీ, ఎపిలో జాతీయ ఆహారభద్రపథకంపై.. గళంవిప్పిన యంపి బైరెడ్డి

నంద్యాల, జూలై 25,ప్రభాతవార్తప్రతినిది

అంద్రప్రదేశ్‌లోని శ్రీశైలం రైల్వే కనెక్టివిటీ ఏమైందని, అలాగే ఎపిలోజాతీయ ఆహార భ ద్రత పథకము అమలు వివరాల విషయంపై నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి కేంద్ర రైల్వే మంత్రిని ప్రశ్నించారు. డిల్లీ జరుగుతున్న పార్లమెంటు సమావేషాల్లో నంద్యాల పార్లమెంటు తరుపున యంపి బైరెడ్డి శబరి గురువారము సంబందిత శాఖ మంత్రులపై పలు ప్రశ్నలు సందించారు.అందులో బాగంగా నంద్యాల పార్లమెంటు పరిదిలోని ప్రముఖ పుణ్యక్షేతం శ్రీశైలంకు రైల్వే కనెక్టివిటి ఎంత వరకు వచ్చిందని అలాగే ఎపిలో జాతీయ ఆహార భద్రత చట్టం అమలు వివరాలు తెలుపాలని కేంద్ర రైల్వే సమాచార బ్రాడ్కాసి ంగ్,ఎలక్ట్రానిక్ ,ఇన్ఫర్మేశన్ టెక్నాలజీ శాఖ మంత్రి అశ్వనీవైష్ణవ్‌ను కేంద్ర వినియోదారుల అహారప్రజాపంపినీ మంత్రి నిముబెన్‌జయంతిభాయ్ బంచానియాలను యంపి ప్రశ్నించారు. ఎపిలో పెండింగులో ఉన్న రల్వేస్ లైన్ ప్రాజక్టుకు సంబందిత ప్రభుత్వం వద్ద డేటా ఉందా? అయితే వాటి వివరాలు తెలుపాలన్నారు. ఎపిలోని శ్రీశైలానికి కొత్త రౌలు మార్గాన్ని వేయడానికి ప్రభుత్వం సాద్యాసాద్యాలను వాటి వివరాలు కాక పోతే దానికి గత కారణాలు శ్రీశైలానికి రైల్వే కనెక్టివిటీని మెరుగు పరచడానికి రైల్వే బోర్డు ఏదైన చొరవ తీసుకుందా? అలా అయితే దాని వివరాలు, నంద్యాల డబ్లింగ్ ,విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయ ి అలా అయితే దాని వివరాలు తెలుపాలని యంపి కేంద్ర రైల్వే మంత్రిని కోరారు.రైల్వే సమాచార బ్రాడ్కాస్టింగ్ ఎలక్ట్రానిక ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్వనీవైష్ణవ్ సమాదానముఇస్తు ఎపిలె పెండింగులో ఉన్న రైల్వే లైన్ ప్రాజెక్టులకు సంబందించి డాక్టరు బైరెడ్డి శబరి ప్రశ్నకు రైల్వే ప్రాజెక్టు రాష్ట్ర సరిహద్దుల్లో విస్తరించి ఉండవచ్చు కాబట్టి రాష్ట్రాల వారీగా కాకుండా జోన్‌ల రైల్వే వారీగా ప్రాజెక్టు మంజూరు చేయబడ్డాయిని అమలు చేయబడతాయని వివరించారు. 1-4-2024నాటికి మొత్తం 41 రైల్వే ఇన్ఫాస్టక్చర్ ప్రాజెక్టులు(17 కొత్త లైన్లు మరియు24డబ్లింగ్) మొత ్తం 5329కిలో పొడవును ్కవర్ చేస్తూ రూ 73743 కోట్ల వ్యయంతోపూర్తిగాపాఇకంగా

ఎపిలో పడి పోవడము ప్రణాళిక అమోదము అమలు ప్రక్రియ దశలో ఉన్నాయని ఇందులో 1006కిమీ పొదవు ప్రారంభించబడిందని మార్చి 2024 వరకు రూ 24150 కోట్లు ఖర్చు చేయబడిందని ఎపిలో పూరి ్తగా పాక్షికంగా నడిపోతున్న కొత్తలైనుమరియు డబ్లిసింగ్ ప్రాజెక్టులు దక్షణ రైల్వే నైరుతి రైల్వే బారతీయ రైల్వేలోని ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ల పరిదిలోకి వస్తాయని జోనల రైల్వే వారీగా ప్రాజెక్టు వివరాలువాటి ఖర్చు ఖర్చు ఖరు ఓచతో సహా బారతీయ రైల్వే వెబ్సైట్ పబ్లిక్ డోమైన్లో అందుబాటులో ఉంచబడ్డాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి తెలిపారు. హైదరాబాద్(తిమ్మాపూర్) శ్రీశైలం(103.60కిమీ) మద్య కొత్తరైలు మార్గం కోసం సర్వే జరిగిందని అయితే ట్రాపిక తక్కువగా ఉండటముతో ప్రాజెక్టును ముందుకు తీసుకెల్లలేక పోయామన్నారు.రైల్వే ప్రాఇజెక్టుల మంజూరు అనేది బారతీయ రైల్వే యొక్క నిరంతర చైతన్యవంతమైన ప్రక్రియఅని రైల్వేఇన్ఫాస్టక్చర్ కనెకిట ్వటీ తప్ప పోయిన లింకు మరియు ప్రత్యామ్నాయ మార్గాలు రద్దీ సంతృప్తి మార్గాల సామాజిక అర్థిక పరిగిణనలు మొదలైన వాటిపై అదారపడి ఉంటాయని కొనసాగుతునాక్న ప్రాజెక్టుల బాద్యతలు మొత్తం నిదులు లభ్యత మరియు పోటీ డిమాండ్లపై అదార పడి ఉంటాయని అయన వివరించారు 3887.48కోట్ల వ్యయంలో కొనసాగుతన్న గుంటూరు-గుంతకల్ (401కిమీ/ డబ్లిసి ంగ్ ప్రాజెక్టులో నంద్యాల బాగం 2024-2025 అర్థిక సంవత్సరములో రూ 480కట్లో వ్యవయం ప్రతిపాదించబడిందని 401కిమీ ప్రాజెక్టు పొదవడులో 313 కిమీ సెక్షన్ ప్రారంబించబడిందని రాష్ట్ర ప్రభుత్వం చూఇకరణ అటవీ శాఖ అదికారుల అటవీ క్లియరెన్సు ఉల్లంఘించిన వినియోగాలను మార్చడం వివిద అదికారుల నుండి చట్టబద్దమైన అనుమతు ప్రాంతంయొక్క భౌగోళిక ,భౌగోళిక పరిస్థితులు శాంతిభద్రతల పరిస్థితివంటి వివిద అంశాలపై రైల్వే ప్రాజెక్టుల పూర్తి చేయడముఅమలు చేయడము అదారపడి ఉంటుందని ప్రాజెక్టు సైట్ యొక్క ప్రాంతంవాతావరణ పరిస్థితులు మొదలైన వాటి కారణంగా నిర్దిష్టప్రాజెక్టుటు కోసం సంవత్సరములో పని చేసి నెలల సంఖ్య ఈ అంశాలన్నీ ప్రాజెక్టుల అమలు పూర్తి సమాయాన్ని ప్రభావితముచేస్తాయన్నారు. నంద్యాల విద్యుద్దీకరఱ పనుల్లో సహా ఎపిలో బ్రాడ్‌గేజ్ లైన్లు 100విద్యుద్దీకరించ బడ్డాయని నంద్యాల యంపి శబరి ప్రశ్నలకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీవైష్ణవ్ లోక్ సభలో సమాదానము చెప్పారు. అలాగే భారత ప్రభుత్వం వినియోగదారుల వ్యవమారల మంత్రిత్వ వాఖ ఆహార ప్రజా పంపినీ శాఖ ఆహార ప్రజా పంపినీ శాఖపై యంపి, శబరి ప్రశ్నించారు. ఎపిలో జాతీయమ అమార భద్రతా చట్ట(ఎనఖెఫ్ఎస్ఎ) కింద మొత్తం అబ్బిదారుల సంఖ్యకు సంబందించి ప్రభుత్వం వద్దఏటా ఉందాఅలా అయితే జిల్లా వారిగా దాని వివరాలు,ప్రభుత్వం ఒక దేశ ం ఒకే రేషన్ కార్డు పథకాన్ని అమలు చేయడానికి ప్రణాళికలు కలిగి ఉందా?అలా అయితే వాటి వివరాలు ఎపి అంతాటా రేషన్ ఇవ్వడముతో అంతోదన వర్గం నుండి ఇతరులకు సంబందించి ప్రభుత్వం వద్ద డేటా ఉందా,అలా అయితే నంద్యాలకు సంబం దించి పూర్తి వివరాలు తెలుపగలరని నంద్యాల యంపి లోక్ సభలో ప్రశ్నించారు. దీనితో కేంద్ర వినియోదారుల వ్యవహారాలు అహార ప్రజా పంపినీ మంత్రిత్వ శాక మంత్రి నిముబెన్ జయంతి బాయ్ సమాదానము ఇస్తు యన్‌యఫ్‌యస్ఎ కార్డు యొక్క జిల్లా వారి డేటా అనుబందించ బడిందని వన్ నేషన్ వన్‌రేషన్ కార్డు ప్రసిద్ది చెందిన రేషన్ కార్డుల దేశవ్యాప్త పోర్టబిలిటి ఎపితో సహా మొత ్తం 36 రాష్ట్రాలు....

2లో

రోడ్డు ప్రమాదంలో.. ఇద్దరు మృతి

నందికొట్కూరుటౌన్, జూలై 25, ప్రభాతవార్త :

నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరు పోలీసుస్టేషన్ పరిధిలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. బ్రాహ్మణకొట్కూరు పోలీసుస్టేషన్ ఎస్ఐ నాగార్జున ఈ సంఘ టనకు సంబంధించిన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నందికొ ట్కూరు బస్సు డిపోనకు చెందిన అర్‌టిసి బస్సు కర్నూలుకు వెళ్తుండగా బ్రాహ్మణకొట్కూరు దాటాక భారత్ పెట్రోల్ బంకు సమీపంలో కర్నూలు నుంచి ఎదురుగా వస్తున్న అప్పి ఆటోను ఢీకొంది. దీంతో ఆటోలో డ్రైవర్ ఈరన్నతో పాటు ఉన్న మరో వ్యక్తి హరికృష్ణ అక్కడికక్కడే మృతి చెందారు. వీరిద్దరు శాతనకోట గ్రామానికి చెందిన వారే. ప్రమాద విషయం తెలుసుకున్న డిఎస్పీ శ్రీనివాసరావు సంఘటనా స్థలానికి చేరుకుని మృతుల కుటుంబాలకు సమాచారం చేరవేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను నందికొట్కూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగార్జున తెలిపారు.

మహానంది అరటికి దేశవ్యాప్త గుర్తింపు తీసుకువస్తాం

- చెంచుగూడెంలో సమస్యలను పరిష్కరిస్తాం : జిల్లా కలెక్టరు

నంద్యాల, జూలై 25, ప్రభాతవార్త ప్రతినిధిః

మహానంది మండలంలో సాగుచేసే సుగంధం అరటికి దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడానికి కృషిచేస్తానని జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా పేర్కొన్నారు. మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో బనానా ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీని సందర్శించి అరటి ఉత్పత్తిదారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టరు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ మహానంది సుగంధ అరటికి దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చి జియోట్యాగింగ్ కోసం ప్రయత్నిస్తామన్నారు. అరటి రైతులు తమ అనుభవాలకు తోడు అధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించుకో వాలని కోరారు. పండించిన అరటి పంటలకు ఏపీ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటి ద్వారా మారె ్కటింగ్‌కు కృషిచేయాలని ఉద్యానశాఖ అధికారులను అదేశించారు. దెబ్బతిన్న అరటి పంటలకు వాతావరణ అధారిత ఇన్స్ రెన్స్ వచ్చేలా ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. రైతులు కోరిన 2 లక్షల వరకు పంట రుణాల పరిమితిని పెంచేందుకు కృషిచేస్తామన్నారు. అల్లినగరం గ్రామంలో అరటితోటలు, బుక్కాపురం పంచాయితీ శ్రీనగర్‌లో పసుపు పంటను కూడ కలెక్టరు సందర్శించి సాగుఖర్చులు, పంట సాగు విధానాలను రైతుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహానందిలోని చెంచులక్ష్మీగూడెం వద్దకు చేరుకొని మామిడితోట చేపట్టిన గిరిజన రైతులతో ముచ్చటిస్తు... మామిడితోటలోని అంతర్గత పంటలను ఆదాయం వచ్చేలా వేసుకోవాలన్నారు. మీ పిల్లలు ఏం చదువు తున్నారు. ఎలా ఉన్నారు అంటూ వివరాలు అడిగారు. పాఠశాలల్లో ఫీజులు అడుగుతున్నారని గిరిజన మహిళలు తెలపగా తాను మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెంచుగూడెంలో పొలం గట్టుచుట్టు ఇచ్చిన కొబ్బరి మొక్కలను సంరక్షించి పెంచాలని కలెక్టరు సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి నాగరాజు, నాబార్డు డిడిఎం సుబ్బారెడ్డి తదితరులు కలెక్టరు వెంట ఉన్నారు.

రాష్ట్రానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయింపు అభినందనీయం

కర్నూలు విద్య, జూలై 25, ప్రభాతవార్త

పార్లమెంటు సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రతే ్యక బడ్జెట్ కేటాయింపు అభినందనీయం అని బిజెపి మహిళామోర్చా కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గొండిపల్లె మాలతి అన్నారు. ఈమేరకు గురువారం నగరంలోని పాతబస్టాండ్ ఎస్ నాగప్ప వీధిలో బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గొండిపల్లె మాలతీ అధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం అంధకారంలో పడిందన్నారు. పెరిగిన పన్నులతో ప్రజల అభివృద్ధికి అటంకం కలిగిందన్నారు. గత ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వల్ల రాష్ట్రాభివృద్ధితో పాటు మహిళలకు పెద్దపీట వేస్తు 33 శాతం రిజర్వేషన్ ద్వారా మహిళలకు రూ.10 లక్షల నుండి రూ.20

పెంపుదల చేయడం హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు ఎన్ సుజాత, జిల్లా కార్యదర్శి ఉర్మిల, జిల్లా కోశాధికారి శారద, మహిళలు శ్రీలక్ష్మీ, గాయత్రీ, ఎస్ భారతి, ఎస్‌పి వినిత, బి సుభద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాండవగల్ ఫీల్డ్ అసిస్టెంట్‌గా ఈరమ్మని కొనసాగించాలి

ఆదోని రూరల్,జూలై 25,ప్రభాతవార్త : మండల పరిధిలోని పాండవగల్ గ్రామ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌గా ఈరమ్మని కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, ఉపాధి మేటీలు అధికారులను కోరారు. గురువారం ఎంపిడిఓ,అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారి ఏపిఓలను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న మాట్లాడుతూ గత 2006 నుండి ఇప్పటివరకు 18సం॥లుగా పాండవగల్ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్‌గా ఈరమ్మ పనుల్లో ఎలాంటి అవకతవకలు,అవినీతి,అక్రమాలు లేకుండ నీతి,నిజాయితీగా మన,తన తారతమ్యం లేకుండ గ్రామంలో అందరికి పనులు కల్పిస్తుందన్నారు. అలాంటి ఫీల్డ్ అసిస్టెంట్‌ను తొలగించడం వల్ల గ్రామంలో పని నిలిచిపోయి ఉపాధి కూలీలకు నష్టం కలుగుతుందని ఆమెను కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. స్పందించిన ఎంపిడిఓ ఈ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్ యక్షులు రామాంజనేయులు,నాయకులు పాండురంగ,ఉపాధి హామీ మేటీలు హుస్సేని,అనంత, ఆంజనేయ,హనుమంతరెడ్డి,ఉపాధి హామీ కూలీలు,హుస్సేని, కొండయ్య, రమేష్,హనుమంతరెడ్డి, భీమయ్య,రాము, మల్లికార్జున, గోవిందరెడ్డి, చిన్నన్న, రామాంజనేయ, పక్కీరయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంరైల్వే కనెక్టివిటీ, ఎపిలో జాతీయ ఆహారభద్రపథకంపై.. గళంవిప్పిన యంపి బైరెడ్డి

(మొదటి పేజీ తరువాయి) : యూటిలో అమలు చేయబడిందని ఓయన్ఓఆర్‌సి చొరవ ముఖ్యంగా వలస కార్మికులు అంతర్గతంగా స్థానభ్రంశం చెందిన వ్యక్తులు(ఐడిపి) మొదలైన వారికి తాత్కాలిక ఉపాదివెతుక్కుంటూ తరచుగా మత నివాస స్థలాలను మార్చుకు నేటట్లు రుజువు చేస్తోందనకన చొరవ కింద యన్‌యప్‌యస్ఎ లబ్ధిదారులు తమ ప్రస్తుతి రేషన్ కార్డు అదారు కార్డు ఎలక్ట్రానిక్ పాయింట్ అప్ బయోమెట్రిక్ ప్రామానికరణతో ఉపయోగించడము ద్వారా దేశంలో ఎక్కడైన తమకు నచ్చిన ఏదైనా సరసమైన దఱు దుఖాణాం (యఫ్‌పియస్) నుండి వారి అర్హత కలిగిన ఆహార దాన్యాన్ని లిఫ్ట్ చేయడానికి అదికారం పొందారని(ఈపిఓయస్) పరికరము ఓయన్ఓఆర్‌సి అటువటంఇ వలస యప్‌యఫ్‌యస్ఎ లబ్ధిదారుల కుటుంబాల సభ్యులను అదే రేషన్ కార్డుతిరగి అదేరేషన్ కార్డుపై బాగాం బ్యాలెన్సు ఆహారదాన్యాలను ఎత్తివేయడానాకి వీలు కల్పిస్తుందని అమె వివరించారు. అంధ్రప్రదేశ్‌లోరేషన్ కార్డుల అదార సీడింగ్ పూర్తియిందని నంద్యాల జిల్లాలో ఎన్ఎఫ్‌యస్ఏ రేషన్ కార్డుల్లో 1490144 యూనిట్ల అదార సీడింగ్ కూడా పూర్తియిందని సెంట్రల్ రిపోజితరీలో ఎటువంటి డేటా ఏదీ నిర్వహించబడదని కేంద్ర మంత్రి సమాదానము ఇచ్చారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

: నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి

ఆత్మకూరు జూలై 25 ప్రభాతవార్త : విద్యార్థులు కృషి పట్టుదల క్రమశిక్షణతో ఇష్టపడి చదవాలని నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో జరుగుతున్న శిక్షాసప్తాహ్ డే..4 వ విద్యా వారోత్సవాల్లో భాగంగా సాంస్కృతిక దినోత్సవం లో పాల్గొని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూసి సంతోషించారు విద్యార్థులను అభినందించి మూడు వేల రూపాయలు బహుమతి అందజేశారు . అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని, అన్నారు మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులు తెలుసుకోవాలని వివరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రత్యామ్నాయ పాఠశాలల కోఆర్డినేటర్ రఘురామిరెడ్డి, ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారి బాలాజీ నాయక్,వెంకటాపురం జడ్పీ హైస్కూల్ ఇ%శ%న్చార్జి ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ఉపాధ్యాయులు జవహర్ నాయక్,దాదాపీరా,దాసు,శోభన్ బాబు నాయక్, ప్రదీప్ కుమార్, రాజానాయక్,కృష్ణుడు, పుష్పలత, స్నేహలత,సునితా సత్యవాణి,మంజూవాణి, పద్మావతి, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న విద్యార్థి సంఘం

నందికొట్కూరు,జూలై 25,ప్రభాతవార్త: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఏ.వి.ఎస్. విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, నియోజకవర్గం కార్యదర్శి మహేష్ మధ్యాహ్న భోజనం పరిశీలించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు భోజనం సరిపడేంత వరకు ఇస్తున్నారా లేదా అని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో 530 మంది ఉండగా 390 మాత్రమే గ్రుడ్లు ఉడక బెట్టారని వారు ఆరోపించారు. విద్యార్థులకు మంచి నీరు సరఫరా చేసేందుకు మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్తానిక ఏవిఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల వి.ఆర్.ఓ.లను వెంటనే బదిలి చేయాలి

నందికొట్కూరు,జూలై 25,ప్రభాతవార్త:

నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలంలో గత 12 ఏళ్ళ నుండి 15 ఏళ్ళుగా ఇక్కడే పని చేస్తు ప్రజలకు సేవలు అంధించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న గ్రామ రెవెన్యూ అధికారులను వెంటనే బదిలి చేయాలని ఎస్సీ,ఎస్టీ సెల్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దిలీప్‌రాజ్ డిమాండ్ చేశారు. గురువారం నంద్యాల డి.ఆర్.ఓ. పద్మజకు వినతి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు రాజకీయ నాయకుల అండతో ఏళ్ళ తరబడి మండలంలో అయిదు మంది వి.ఆర్.ఓ.లుగా ఉంటూ నిర్లక్ష్య దోరణితొ పనులు చేయడంలేదని తక్షణమే బదిలి చేయాలని కోరారు. రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జేఏసి చైర్మన్ రాజు నాయుడు, డెమోక్రటిక్ యువజన సంఘం అధ్యక్షులు షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలిన

నందికొట్కూరు,జూలై 25,ప్రభాతవార్త: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఈ నెల 18 నుండి జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షనా తరగతులను రాష్ట్ర పరిశీలకులు ఎస్ఇఆర్టీ సోమేఖర్ గురువారం పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. శిక్షణను ఉపయోగించుకొని పాఠశాల అభ్యాసన వాతావరణాన్ని మెరుగుకోవాలని కోర్సు కో-ఆర్డినేటర్ సుభాన్ తెలిపారు. నంద్యాల జిల్లా ఏ.ఎం.ఓ. శ్రీమతి లలితకుమారి, అస్టిస్టెంట్ ఎం.ఓ. యూసుఫ్‌బాష ఉపాద్యాయులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా సి.పి.యం.రాస్తా రోకో

నందికొట్కూరు,జూలై 25,ప్రభాతవార్త:

పార్లమెంటులో ఆర్థికశాఖ మంత్రి నిర్మిలాసీతారామన్ ప్రవేశపెటిఇన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సి.పి.యం. పార్టీ నాయకులు రాస్తా రోకో నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు ఎం.నాగేశ్వరరావు, పి.పక్కీర్‌సాహెబ్ మాట్లాడుతు ఎనిఇ్నకల అనంతరం రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని భారీగా నిధుల వస్తాయని, విభజన చట్టంలోనిఇ అన్ని అంశాల అమలుకు నిధులు వస్తాయని ఆశించిన నిరాశే ఎదురైందని వారు తెలిపారు. సంక్షభంలో ఉన్న విశాఖ ఉక్కును ఆదుకొనక పోగా రూ.632 కోట్లు తగ్గించారన్నారు. దాదాపు రూ.125 కోటుప్ల కోత పడిందన్నారు. రాష్ట్రం పట్ల బిజెపి సవతితల్లి ప్రేమ చూపించిందని అనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు బాస్కర్‌రెడ్డి, టి.గోపాలకృష్ణ, నాగన్న డి.వై.యఫ్.ఐ.అధ్యక్షులు దూదేకుల బాబు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్న మోడల్‌స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

– విద్యాశాఖాధికారికి ఫిర్యాదులు : బిటిఎఫ్

నంద్యాల విద్య, జూలై 25, ప్రభాతవార్త: జిల్లాలోని పాణ్యం సుగాలిమెట్ట మోడల్ స్కూల్‌లో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అడ్మిషన్ ఫీజు, హాస్టల్ ఫీజు పేరిట అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నారని జిల్లా విద్యాశాఖాధికారికి జూన్ నెలలో తల్లిదండ్రులు లిఖీతపూర్వక ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని బహుజన టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు సతీష్‌కుమార్ గురువారం తెలిపారు. పాఠశాలలో చేర్పించడానికి విద్యార్థులను తీసుకెళ్లితే అడ్మిషన్ ఫీజు, హాస్టల్ ఫీజు పేరిట అక్రమ వసూళ్ళకు పాల్పడుతన్నారని రసీదు అడిగితే ఇవ్వడం లేదని విద్యార్థుల తల్ ్లదండ్రులు బహుజన టీచర్స్ ఫెడరేషన్ దృష్టికి తెచ్చారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు గత నెల 23న జిల్లా విద్యాశాఖాధికారికి లిఖీతపూర్వక ఫిర్యాదు చేసి నెలరోజులు అయినా పట్టించుకోలేదని ఆరోపించారు. యాంటికరప్షన్ యాక్టు 1987 సెక్షన్ 7 ప్రకారం చట్టరీత్యానేరం అవుతుందని పేర్కొన్నారు. నంద్యాల డిఈఓ మౌనంగా ఉండడం పలు అనుమానాలకు తావిస్తుందని ఆరోపించారు. ఈవిషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

పాలిసెట్ తుదిదశ కౌన్సిలింగ్

– మిగిలిన సీట్లకు ఈనెల 31న స్పాట్ అడ్మిషన్లు

నంద్యాల విద్య, జూలై 25, ప్రభాతవార్త: పాలిసెట్ తుదిదశ కౌన్సిలింగ్‌కు ఏర్పాట్లు మిగిలిన సీట్లను ఈనెల స్పాట్ అడ్మిషన్‌లో భర్తీ చేయనున్నట్లు పాలిసెట్ అధికారులు తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలో అందుబాటులో ఉన్న సీట్ల వివరాలను జూలై 27 నోటీస్ బోర్డులో ప్రదర్శించనున్నారు. సాంకేతిక విద్యాశాఖ సంచాలకులు అదేశాలు జారీచేశారు. మిగిలిన సీట్లను పాలిసెట్ అర్హత సాధించినా అర్హతలేని అభ్యర్థులతో భర్తీచేస్తామని అదేశించారు. సాంకేతిక కన్వీనర్ గణేష్‌కుమార్ పేర్కొన్న వివరాల మేరకు క్యాటగిరిల వారిగా ఈనెల 27న నోటీస్‌బోర్డులో ఉంచుతామన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్‌లు నిర్ణయించిన రుసుంతో జూలై 31న వ్యక్తిగతంగా విద్యార్థులు సీటు అశిస్తున్న పాలిటెక్నిక్ కళాశాలలకు హాజరుకావాలని కన్వీనర్ స్పష్టం చేశారు. ఇప్పటికే కౌన్సిలింగ్ ద్వారా సీటు కేటాయింపు పొందిన కోర్సుల్లో చేరిన అభ్యర్థులు స్పాట్ అడ్మిషన్లకు అర్హులు కాదని కన్వీనర్ తెలిపారు. స్పాట్ అడ్మిషన్ల ద్వారా ప్రవేశం పొందిన ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదని కన్వీనర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మధ్యాహ్నభోజనంలో మెను తప్పనిసరి

పాములపాడు, జూలై 25, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్నభోజన తయారిలో మెను తప్పనిసరిగా పాటించాలని ఎంపీడిఓ సరస్వతీ నిర్వాహకులకు అదేశించారు. గురువారం మండలంలోని వేంపెంట గ్రామ బానకచర్ల గ్రామ సచివాలయాలను ఆమె సందర్శించారు. వేంపెంట ప్రాధమిక పాఠశాలలో మధ్యాహ్నభోజనాన్ని ఎంపీడిఓ సరస్వతీ తనిఖీ చేశారు. అలాగే గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పంచాయితీ కార్యదర్శులకు అదేవించారు. గ్రామాల్లో ఓడిఎఫ్ సర్వే గురించి అరాతీశారు.

విద్యార్థినీలు వ్యక్తిగత శుభ్రత పాటించాలి

మిడుతూరు, జూలై25, ప్రభాతవార్త:

విద్యార్థినీలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వరలక్ష్మి సూచించారు. ఈ మేరకు గురువారం మండలంలోని దేవనూరు, కడుమూరు గ్రామాల్లో కిశోర బాలికల ఆరోగ్య సంరక్షణ, రుతుక్రమం, వ్యక్తిగత పరిశుభ్రత, విద్య, బాల్య వివాహాల నిర్మూలనపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినీలు బాగా చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. హెల్ప్‌లైన్ నంబర్‌లు 1098, 181, 100 గురించి వివరించారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలని సూచించారు. దోమకాటుకు గురికాకుండా రాత్రి వేళల్లో దోమతెరలను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు స్వర్ణలత, రమాదేవి, ఏఎన్ఎంలు సరస్వతి, ఎంఎల్‌హెచ్‌పీ ప్రవళిక, ఎంఎన్‌కే అరుణ, ఏడబ్ల్యూడబ్ల్యూ నాగేశ్వరమ్మ, మాధవి, సౌజన్య, ఆశావర్కర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్యేక ఆధార్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోండి

– పదేళ్లు దాటిన ఆధార్ కార్డులను అప్‌డేట్ చేసుకోవాలి : ఎంపిడిఓ జనార్థన్

పెద్దకడుబూరు,జూలై 25,ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ సెంటర్ సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,పదేళ్లు దాటిన ఆధార్ కార్డులను అప్‌డేట్ చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి జనార్థన్ కోరారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది లేకుండ ఉండేందుకు ఆయా గ్రామాల్లో సచివాలయం నందు ప్రత్యేక ఆధార్ సెంటర్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు ఆధార్ సెంటర్లకు వెళ్లి ఆధార్ కార్డులో మార్పులు,చేర్పులు చేసుకోవచ్చని ఐదేళ్ల దాటిన చిన్నారులకు ఆధార్ కార్డులను అప్‌డేట్ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ఆధార్ కార్డులు మార్పులు,చేర్పుల కోసం నాలుగు రోజుల క్యాంపు కొనసాగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దత్తాత్రేయ స్వామివారికి విశేషపూజలు

శ్రీశైలంప్రాజెక్టు,జులై25,ప్రభాతవార్త



లోక కల్యాణం కోస ం శ్రీశైలక్షేత్రంలో గురువారంనాడు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకోని ఉన్న శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు నిర్వహించబడ్డాయి.ప్రతి గురువారం దేవస్థానం(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించ బడింది. ఈ పజ కార్యక్రమం నిరి ఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజను జరిపించబడింది.ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం,విశేష పూజలు నిర్వహించబడ్డాయి.లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు, మహే శ్వరులు, ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్దుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయులు వారికి ఎంతో దగ్గర సంబందం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం క్రింద దత్తాత్రేయుల వారు తపసు ్చేసారని ప్రతీతి.అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు.వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

వాల్మీకుల ఎస్‌టి బిల్లును కేంద్రానికి సిఫారసు చేయాలి

– ఏపివిబిఎస్ జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్

ఆలూరు,జూలై 25,ప్రభాతవార్త : వాల్మీకుల ఎస్‌టి బిల్లును కేంద్రానికి సిఫారసు చేయాలని ఏపివిబిఎస్ జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్ రాష్ట్ర మంత్రులు,ఎమ్మెల్యేలను కోరారు. వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్పించాలని కోరుతూ మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్,ఎక్సైజ్,మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర,డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి,రంపచోడవరం ఎమ్మెల్యే సిరీషా,మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,మదనపల్లె ఎమ్మెల్యే షహజహాన్,పలాస ఎమ్మెల్యే గౌతు సిరీషా,జనసేన ముఖ్య నాయకులు,పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్,బిసివై పార్టీ అధినేత బోడే రామచంద్ర యాదవ్‌లను గురువారం కలిసి వినతిపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఎల్లార్తి అర్జున్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న వాల్మీకి/బోయలను ఎస్‌టిలో చేర్పించే విధంగా తమవంతుగా మన వాల్మీకి/బోయ జాతి కోసం అసెంబ్లీలో ఎస్‌టి బిల్లును రాష్ట్రం నుంచి కేంద్రానికి సిఫారసు చేసేవిధంగా చూడాలన్నారు. ఈ విషయంపై స్పందించిన మంత్రులు,ఎమ్మెల్యేలు వాల్మీకి/బోయలను ఎస్‌టిలో చేర్పించడానికి మా వంతు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

రాష్ట్ర స్థాయి క్రీడాకారులకు దుస్తుల పంపిణి

నందికొట్కూరు,జూలై 25,ప్రభాతవార్త: ఈ నెల 27, 28 తేదీలలో నంద్యాల పట్టణంలో జరుగబోవు రాష్ట్రస్థాయి రోప్ జంప్ క్రీడాకారులకు శ్రీనవనంది పాఠశాల చైర్మన్ బద్దుల శ్రీధర్ క్రీడా దుస్తులు పంపిణి చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనపరిచి రాష్ట్రానికి ఉమ్మడి జిల్లాకు పతకాలు పంట పండించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రోప్ జంప్ కార్యదర్శి బి.యేసేపు, వ్యాయామోపాధ్యాయులు సుబ్బన్న, రాఘవేంద్ర, గుణకర్ తదితరులు పాల్గొన్నారు.

అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

– ఎస్ఐ మహేష్ కుమార్

పెద్దకడుబూరు,జూలై 25,ప్రభాతవార్త : మండల పరిధిలోని కల్లుకుంట,మేకడోన,నౌలకల్ గ్రామాల్లో శుక్ర,శనివారాల్లో జరిగే కౌడే పీర్ల వేడుకలు ఆయా గ్రామాల ప్రజలు ప్రశాతంగా జరుపుకోవాలని అనవసరంగా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ మహేష్ కుమార్ హెచ్చరించారు. గురువారం ఎస్ఐ పోలీస్ సిబ్బందితో కలిసి ఆయా గ్రామాల్లో పర్యటించారు. వేడుకలు రాజకీయాలకు తావు లేకుండ పార్టీలకు అతీతంగా గ్రామస్తులు ఒకరినొకరు సహకరించుకుంటూ వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఉద్దేశపూర్వకంగా ప్రజలను ఇబ్బందులు పెడితే సహించమన్నారు. గొడవలు జరుగకుండ ఆయా గ్రామాల్లో గ్రామ పెద్దలు,టిడిపి,వైసిపి పార్టీల నాయకులు చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా రావి ఆకుపై చిత్రం

ఆదోని రూరల్,జూలై 25,ప్రభాతవార్త

నేడు శుక్రవారం (జూలై 26) కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా మండల పరిధిలోని అలసందగుత్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని తలారి నిఖీత రావి ఆకుపై దేశ సైనికులు,మన త్రివర్ణ పతాకాన్ని అద్భుతంగా కత్తిరించి చిత్రాన్ని తయారు చేసింది. కార్గిల్ యుద్ధంలో ప్రాణాలర్పించిన మన దేశ సైనికులను స్మరించుకునేందుకు ఈ చిత్రాన్ని చేసినట్లు నిఖీత తెలిపింది. డ్రాయింగ్ ఉపాధ్యాయుడు ఎన్ కీర ప్రత్యేక శిక్షణతో ఈ చిత్రాన్ని చేసినట్లు పేర్కొంది. చిత్రాన్ని మూసిన ప్రధానోపాధ్యాయురాలు గిరిజాదేవి,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థిని నిఖీతను అభినందించారు.

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకై మార్చ్‌ఫాస్ట్‌ల శిక్షణ

నంద్యాల విద్య, జూలై 25, ప్రభాతవార్త:

ప్రతి జిల్లా నుండి స్కౌంట్ అండ్ గైడ్ టీచర్లకు శిక్షణా తరగతులు నిర్వహించి వారి ద్వారా విద్యార్థులకు రాబోయే స్వాతంత్ర్య దినోత ్సవ వేడుకలకు విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు వీరిని ఉపయోగించుకుంటున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ కమిషనరు విజయరామరాజు గురువారం ఉత్తర్వులు జారీచేశారు. స్కౌట్ అండ్ గైడ్ టీచర్లకు ఆగష్టు 1 నుంచి 14వ తేది వరకు ట్రైనింగ్ నిర్వహణ ఇస్తారు. రాష్ట్రంలోని గుంటూరు జిల్లాలోని తాడికొండ, కృష్ణా జిల్లాలో పులిగడ్డ, ఏలూరు జిల్లాలో ముసులురు కేంద్రాల్లో ఈశిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి జిల్లాలోని అందరు విద్యాశాఖాధికారులు ఈసమాచారాన్ని చేరవేయాలని అదేశించారు.

పెద్దహ్యాట గ్రామానికి ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించండి

హొళగుంద,జూలై 25,ప్రభాతవార్త : పెద్దహ్యాట గ్రామానికి ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దస్తగిరి, శ్రీరంగలు అన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ఆదోని డిపో మేనేజర్ మహమ్మద్ రఫీకి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దహ్యాట గ్రామం నుండి హొళగుందలో పాఠశాల,కళాశాలలలో ఉన్నత చదువులు చదువుకోవడానికి దాదాపు 40మందికిపైగా విద్యార్థులు ప్రయాణిస్తున్నారన్నారు. గ్రామం నుండి 1.5కి.మీ ప్రధాన రహదారికి నడుచుకుంటూ రావాలని,ప్రధాన రహదారి నుండి 7కి.మీలు మండల కేంద్రానికి రోడ్డు మార్గం ఉందన్నారు. మరో రోడ్డు మార్గం ఆలూరు,ఎల్లార్తి మీదుగా హొళగుందకు రోడ్డు మార్గం ఉందని ఈ రెండు రోడ్డు మార్గాలలో ఆదోని డిపోకు చెందిన ఆర్టీసి బస్సులు రోజు నడుస్తున్నాయన్నారు. ఆలూరు సులువాయి మీదుగా వచ్చే బస్సు సమ్మతగేరి గ్రామంలో లోపలికి వెళ్లి తిరిగి ప్రధాన రహదారికి చేరుకుంటుందని ఆ రోడ్డు మార్గంలో ఉన్న పెద్దహ్యాట గ్రామంలోకి బస్సు రావడానికి ఎటువంటి ఇబ్బందులు లేవన్నారు. ఈ రోడ్డు మార్గాలలో ఏదో ఒక రోడ్డు మార్గాన విద్యార్థి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన డిపో మేనేజర్ రఫీ ఆ రోడ్డు మార్గాలలో ఉన్న బస్సు సర్వీసులను విద్యార్థులకు అనుకూలంగా అతి తొందరలో బస్సు సర్వీసు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సతీష్ కుమార్,నాయకులు మల్లి,విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

సోమయాజులపల్లెలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

బండిఆత్మకూరు, జూలై 25, ప్రభాతవార్తఃి బండిఆత్మకూరు మండలంలోని సోమయాజులపల్లె గ్రామంలో రాష్ట్రీయ గోకుల మిషన్ ద్వారా ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని గురువారం గ్రామంలో నిర్వహించారు. ఈశిబిరం నందు గొడ్డుమోతు పశువులకు, ఎదకురాని పశువులకు, పరీక్షలు నిర్వహించారు. వాటి నివారణకు ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈసందర్భంగా పశువైద్యురాలు డా.గౌసియా బేగం మాట్లాడుతూ పాడిరైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పశువులకు ఎలాంటి వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన చర్యలు, పాలు ఉత్పత్తి పెంపొందించేందుకు మార్గాలు, పచ్చిమేత ప్రాముఖ్యత రైతులకు వివరించారు. పశువుల్లో గర్భకోశ వ్యాధులు రాకుండా రైతులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు సంక్రమించే వ్యాధులు వాటి నివారణ చర్యలు పశుపోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. మరియు మేలైన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పశువైద్యులు డా.అనుషా, సుధాకర్‌రెడ్డి, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ మహాబూబ్‌బాష, ఏహెచ్‌లు సమీర, లక్ష్మీప్రసన్న, ఉమా మహేశ్వరీ, వెటర్నినరీ అసిస్టెంట్ శశిధర్‌రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయశాఖ పథకాలపై రైతులకు వివరించాలి

పాములపాడు, జూలై 25, ప్రభాతవార్తఃి వ్యవసాయశాఖ అమలు చేస్తున్న పథకాల గురించి రైతులకు వివరించాలని ఆత్మకూరు వ్యవసాయ సంచాలకులు ఆంజనేయ అన్నారు. గురువారం స్థానిక వ్యవసాయశాఖాధికారి కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రైతులకు అవసరమయ్యే పనిముట్లు, పరికరాలను గుర్తించి అర్హులైన రైతాంగానికి అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు రాయితీపై అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. బయో మందులు విక్రయిస్తే సంబంధిత డీలర్లపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈసమావేశంలో వ్యవసాయ అధికారి ఫణిశ్వర్‌రెడ్డి, ఏఈఓ మద్దిలేటి, వ్యవసాయశాఖ సిబ్బంది, ఎంపీఈఓలు పాల్గొన్నారు.

కళాకారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

ఆదోనిలీగల్, జూలై25, ప్రభాతవార్త; విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన టీడీపీ నేడు కూటమిగా ఏర్పడి అధికారంలోకి వచ్చిందని, అయితే కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వైసీపీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు ఎస్.గోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం కళాకారులకు ఇస్తున్న రూ.6 వేలు పింఛన్‌ను, రూ.10 వేలకు పెంచాలన్నారు. అర్హులైన కళాకారులందరికీ కొత్త పింఛన్‌లను అందించాలని, ఆర్టీసీ బస్సుల్లో రాయితీలు కల్పించాలన్నారు. జానపద, భజన కళాకారులకు వాయిధ్య పరికరాలు సబ్సిడీపై అందించాలన్నారు. కళాకారులకు పట్టణం, గ్రామాల్ల ఇంటి స్థలాలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కళాకారులకు గుర్తింపుకార్డు ఇవ్వాలన్నారు. నాటకరంగం బతకడానికి కళాకారులు ఇచ్చే ప్రదర్శనలకు ఆర్థిక సాయం అందించాలన్నారు. తదితర సమస్యలపై ప్రభుత్వం స్పందించి కళాకారులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఉద్యానవన పంటల పై అవగాహన సదస్సు

చాగలమర్రి, జూలై 25, ప్రభాతవార్త: మండలంలోని కదిరిపురం తండా గ్రామంలో ఉపాధిహామీ పథకం ద్వారా అందిస్తున్న ఉద్యానవన పంటల సాగు పై మండల ఉపాధిహామీ ఏపీవో నిర్మలదేవి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం కింద 380 ఎకరాల్లో పంట సాగుకు గాను 146 ఎకరాలు సాగుకు రైతులను గుర్తించామన్నారు. 5 ఎకరాలలోపు ఉన్న చిన్న,సన్నకారు రైతులకు పండ్ల తోటల సాగుకు అవకాశం ఉందన్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా పంద శాతం సబ్సిడీతో ఉద్యానవన పంటలను సాగు చేసుకోవచ్చని వివరించారు. ఆసక్తిగల రైతులు తమ ఆధార్‌కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం, జాబ్‌కార్డుతో ఎంపిడివో కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు

చాగలమర్రి, జూలై 25, ప్రభాతవార్త: జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి, ఇరిగెల సూర్యనారాయణరెడ్డిల సూచనల మేరకు చాగలమర్రి పట్టణంలో గురువారం క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పట్టణ జనసేన నాయకులు సుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. జనసేన సభ్యత్వం పొందిన వారికి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాల పై అవగాహన కల్పించారు. అలాగే కేంద్ర బడ్జెట్‌లో అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.15వేల కోట్లు ప్రత్యేక ఆర్థిక సహాయం ప్రకటించిన ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అబ్దుల్లా, ముల్లా షబ్బీర్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

ఆదోనిలీగల్, జూలై25, ప్రభాతవార్త; కేంద్ర బడ్జెట్‌పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ పి.మురళీమోహన్ అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక కళాశాలలో అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ 2024-25కు సంబంధించిన అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండే సంతులిత బడ్జెట్ అవసరమని చెప్పారు. బడ్జెట్‌పై అవగాహన పెంచుకోవడం కోసం విద్యార్థులకు సెమినార్ నిర్వహించడం శుభపరిణామమని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజనీతిశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం.అయ్యప్ప, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎం.బాలస్వామి, అర్థశాస్త్ర విభాగాధిపతి డా.ఎం.రామకృష్ణ, గోవిందు, యల్లప్ప, నిఖీల్, ఈరన్న, వెంకటరామిరెడ్డి, సురేష్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

నంబరు ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్

నంద్యాల క్రైం, జూలై 25, ప్రభాతవార్త ఃి నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా ఆదేశాల మేరకు గురువారం నంద్యాల పట్టణంలో నంబరు లేని ప్లేట్ వాహనాలపై రెండురోజుల పాటు ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా నంద్యాల పట్టణ పరిధిలోని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్ అధ్వర్యంలో ఈడ్రైవ్ నిర్వహించారు. పట్టణంలో నంబర్ ప్లేటులేని 52 మోటార్ సైకిళ్ళను సీజ్ చేశారు. మోటార్ వెహికల్ చట్టప్రకారం జరిమాన విధించారు. అనంతరం సదరు వాహనానికి సంబంధించిన నంబర్‌ప్లేట్ సమర్పిస్తే ధృవపత్రాలను పరిశీలించి వాహనాలకు సంబంధించిన వ్యక్తులకు అప్పగించడం జరిగింది. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా మాట్లాడుతూ నంద్యాల జిల్లా అంతట స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు వారి వెహికల్‌కు సంబంధించిన నంబర్‌ప్లేట్ కలిగి ఉండాలని వాహనంపై వెళ్లె సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరలించాలన్నారు. ఫోర్‌వీల్ వాహనదారులు తప్పనిసరిగా సీటుబెల్ట్ ధరించి రోడ్డు భద్రత నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తు సురక్షితంగా గమ్యస్థానం చేరాలని ఎస్పీ తెలిపారు.

జింకల నుండి రైతుల పంటపొలాలు కాపాడండి

పత్తికొండ,జూలై 25,ప్రభాతవార్త : పత్తికొండ మండలంలో జింకల బారి నుండి రైతుల పంటపొలాలను కాపాడాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు. మండల పరిధిలోని నలకదొడ్డి గ్రామపొలాల్లో రైతులు వేసిన పత్తి,మిరప,ఆముదం,టమోటా తదితర పంట మొలకలను జింకలు నాశనం చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఎవరూ పట్టించుకోకుండ ఉంటే తమ పంటలు నాశనం అవుతాయని వాపోయారు. వేలకు వేలు అప్పులు చేసి పంటలు సాగు చేస్తే మొలక వచ్చే సమయంలో జింకలు తమ పంటపొలాల్లో చేరి పంటను నాశనం చేస్తున్నాయన్నారు. ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇలా జరుగుతుందన్నారు. ఫారెస్ట్ అధికారులు రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఫారెస్ట్ అధికారులు అడవిలో డ్యూటీ చేయకుండ పట్టణంలోని కట్టెల మిషన్‌ల వద్ద,గ్రామాల్లో డ్యూటీలు చేస్తున్నారని రైతులు మండిపడ్డారు. తక్షణమే ఫారెస్ట్ అధికారులు జింకలను పట్టుకుని అడవిలోకి వదలాలని రైతులు కోరారు.

బిన్నత్వంలో ఏకత్వం మన భారతీయ నేపథ్యం..

పత్తికొండ,జూలై 25,ప్రభాతవార్త : బిన్నత్వంలో ఏకత్వం మన భారతీయ నేపథ్యం అని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భ్రమరాంబ అన్నారు. గురువారం శిక్ష సప్తాహ్ కార్యక్రమాలు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన దేశంలో వివిధ రకాల మతాలు,భాషలు,సంస్కృతులు,ఆచారాలు, సాంప్రదాయాలు ఉన్నప్పటికీ మనమంతా ఒకే పూలమాలలో ఇమిడిపోయామన్నారు. విద్యార్థులు బిన్నత్వంలో ఏకత్వం మార్గంలో నడిచేవిధంగా టీచర్లు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పిల్లలు అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

వేంపెంటలో పొలంబడి

పాములపాడు, జూలై 25, ప్రభాతవార్తఃి మండల పరిధిలోని వేంపెంట గ్రామంలో గురువారం పొలంబడి గ్రామ సభను నిర్వహించారు. ఈసందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఫణిశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ప్రధానంగా వరిపంటను పండిస్తున్నారని తెలిపారు. మేలైన సాగుపద్ధతులు పాటించి నాణ్యమైన పంట ఉత్పత్తులు పొందాలని రైతాంగానికి సూచించారు. పొలంబడి నిర్వహించే క్షేత్రంలో 14 వారాల పాటు అధికారులు, శాస్త్రవేత్తలు, క్షేత్రస్థాయిలో గ్రామానికి వచ్చి సలహాలు, సూచనలు అందిస్తారని పేర్కొన్నారు. పండించిన పంట దిగుబడులను రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా మార్కెంటింగ్ చేసుకునేలా రైతాంగాన్ని చైతన్యపరచాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఈఓ మద్దిలేటి, పంట ఉత్పత్తుల సంఘం సిఈఓ అలిమా సుల్తాన్, ఎంపీఈఓలు పాల్గొన్నారు.

అట్టహాసంగా రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

కొత్తపల్లి, జూలై 25, ప్రభాతవార్తఃి మండల పరిధిలోని గోకవరం గ్రామంలో గోకవరం హుశేన్‌సాహేబ్ దర్గా ఉరుసు సందర్భంగా గురువారం ఒంగోలు జాతి వృషభాలకు ఆరు పళ్ళ విభాగంలో రాష్ట్రస్థాయి బండలాగు పోటీలు అట్టహాసంగా నిర్వహించారు. ఈపోటీలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 12 జతల ఒంగోలు జాతి వృషభాలు పాల్గొన్నాయి. ఈహోరా హోరి బండలాగుడు పోటీలలో విజేతలుగా కర్నూలు జిల్లా కోడుమూరు మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన కృష్ణప్రసాద్ వృషభాలు 5073.1 అడుగులు లాగి మొదటి బహుమతి అందుకున్నాయి. మొదటి బహుమతి దాత పుల్యాల చంద్రశేఖర్‌రెడ్డి రూ.35,000 విజేతలకు అందించారు. అదేవిధంగా అనంతపురం జిల్లా ఏ నారాయణపురం గ్రామానికి చెందిన వృషభాలు 4800 అడుగులు లాగాయి రెండవ బహుమతి దాత చాకలి నాగశేషులు భార్య సుబ్బలక్ష్మీ రూ.25,000లు అందించారు. మూడవ బహుమతి నందికోట్కూరు మండలం మల్యాల గ్రామానికి చెందిన షేక్ మైమున్నా నంద్యాల జిల్లా గోస్పాడు మండలం కలుగోట్ల గ్రామానికి చెందిన రమేష్‌నాయుడుల ఉమ్మడి వృషభాలు 4576.6 అడుగులు లాగి రూ.15,000లు సొంతం చేసుకున్నారు. నాల్గవ బహుమతి డా.గురునాథ్ డోన్ కొత్తకోట గ్రామ వృషభాలు 4500 అడుగులు లాగి రూ.10,000లు, ఐదవ బహుమతి ప్రకాశం జిల్లా దర్శికి చెందిన గరిపాటి వెంకట్ వృషభాలు 4341.7 అడుగుల లాగి రూ.8 వేలు, అరవ బహుమతి నంద్యాల జిల్లా బండిఆత్మకూరు మండలం ఏ కోడూరు గ్రామానికి చెందిన చాగంటి నాగేశ్వర్‌రెడ్డి వృషభాలు 4204 అడుగులు లాగి రూ.5 వేలు గెలుపొందాయి. ఈకార్యక్రమంలో గోకవరం సర్పంచ్ కలబండి మారెప్ప, గ్రామస్థులు పాల్గొన్నారు.

వేతన సవరణ కమిటీకి చైర్మన్‌ను నియమించాలి ; ఎస్టీయూ నాయకులు

– 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలి

ఆదోనిలీగల్, జూలై25, ప్రభాతవార్త; వేతన సవరణ కమిటీకి చైర్మన్‌ను నియమించాలని, 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని ఎస్టీయూ రాష్ట్ర సహాధ్యక్షులు సి.నాగరాజ్, రాష్ట్ర కౌన్సిలర్ జి.వీరచంద్రయాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు వి.రమేష్‌నాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో పట్టణ ఆర్థిక జంబులయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ వేతన సవరణ కమిటీకి చైర్మన్‌ను వెంటనే నియమించాలని కోరారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో ఉద్యోగులను ఉపాధ్యాయులను ఆర్థికంగా ఇబ్బందులు పెట్టిందని, విద్యారంగ సమస్యలు పరిష్కరించడానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఉపాధ్యాయులకు రావాల్సిన కరువు భత్యం బకాయిలు, సరెండర్ లీవ్‌లకు సంబంధించిన సొమ్ము, పీఆర్సీ బకాయిలు, ఏపీజీఎల్ఐ, జీపీఎఫ్ రుణాలు, పండగ అడ్వాన్స్‌లు రావాల్సిన సొమ్మును గత ప్రభుత్వం దారి మళ్లించారన్నారు. ఉద్యోగుల సహనంతో ఓర్చుకొని ఎన్నికల సమయంలో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంపై ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. వారి ఆశలకు అనుగుణంగా 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించి ఆదుకోవాలన్నారు. 117 జీవోను రద్దు చేయాలన్నారు. ఉపాధ్యాయుల పక్షాన ఈ ప్రభుత్వం ఉందని నిరూపించుకునేందుకు సమస్యలతో పాటు వారికి రావాల్సిన బకాయిలు ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ ఆదోని పట్టణశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవి, భీమరాజు, వీరేష్, గంగానాయక్, వెంకటరామిరెడ్డి, శ్రీరాములు, జయరాముడు, నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనకు అందరు సహకరించాలి

చాగలమర్రి, జూలై 25, ప్రభాతవార్త: కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరు సహకరించాలని ముత్యాలపాడు వైద్యాధికారి తస్లీమా సుల్తానా కోరారు. మండలంలోని కదిరిపురం తండాలో జరుగుతున్న కుష్టు వ్యాధి సర్వేను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశా, మగవాలంటీర్ ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్నప్పుడు శరీరం పై స్పర్శలేని మచ్చలు ఉంటే ప్రజలు చూపించుకోవాలన్నారు. ఏదైనా కుష్టు వ్యాధి కేసు నిర్ధారణ అయితే చికిత్స సక్రమంగా తీసుకుంటే ఏ దశలో ఉన్నా పూర్తిగా నయమవుతుందని తెలిపారు. మందుల ద్వారానే ఈ వ్యాధిని నయం చేయవచ్చునని కుష్టు వ్యాధి నిర్మూలన సమాజం నిర్మించుటలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి వెంకటేశ్వర్లు, సీహెచ్‌వో వాణి, హెల్త్ అసిస్టెంట్ మనోహర్, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సమిష్టిగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం - సర్పంచ్ తులసిరెడ్డి

బనగానపల్లెరూరల్, జూలై 25, ప్రభాతవార్త: సమిష్టిగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని మిట్టపల్లె, కాపులపల్లె గ్రామాల సర్పంచ్ ఎడమకంటి తులసిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మిట్టపల్లె గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తులసిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మనోహర్‌రెడ్డిల ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వీధిలైట్లు, నీటి కుళాయిల గురించి సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన సర్పంచ్ త్వరలో ఆయా సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ సెక్రటరీని ఆదేశించారు. అదే విధంగా గ్రామంలో ఉన్న వివిధ సమస్యలను పరిష్కరించుకుని రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ విశ్వనాథరెడ్డి, వడిశల రామసుబ్బారెడ్డి, మహానందిరెడ్డి, విశాలాంధ్ర రిపోర్టర్ గుండం హరికృష్ణారెడ్డి, ఎన్.రామసుబ్బారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, గుండం వెంకటసుబ్బారెడ్డి, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తక్కువ ధరలకే బియ్యం, కందిపప్పు విక్రయాలు

– జిల్లా పౌరసరఫరాల అధికారి

నంద్యాల టెక్కె, 25 జూలై, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో నంద్యాల టెక్కె మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రాలలో తక్కువ ధరలకే బియ్యం, కందిపప్పును విక్రయిస్తున్నట్లు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకట రాముడు కోరారు. గురువారం సాయంత్రం టెక్కె మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రాన్ని డిప్యూటీ తహశీల్దారు ప్రసాదరావుతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల అధికారి వెంకటరాముడు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తక్కువ ధరలో బియ్యం, కందిపప్పు ్ల అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కేంద్రాలల్లో కిలో కిందిపప్పు రూ.160లు, స్టీమ్ బీపీటీ సోనామసూర రూ.49లు, బీపీటీ సోనా మసూర రూ.48లకు మూడురకాల సరుకులను విక్రయిస్తున్నట్లు తెలిపారు. నంద్యాలతో పాటు ఆళ్లగడ్డ, ఆత్మకూరు, నందికొట్కూరు పట్టణాలలో ఉదయం 7నుండి 12గం॥ల వరకు, సాయంత్రం 4 నుండి 7గం॥ల వరకు కౌంటర్లలో విక్రయిస్తున్నారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు అమీర్‌బాషా, ఫోరం సభ్యులు నాగేంద్రరావు, శ్రీనివాసులు, రజనీకాంత్, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యం రవాణా చేసినా, అమ్మినా కఠిన చర్యలు తప్పవు

:- సెబ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ఎస్ రవికుమార్

ఆలూరు,జూలై 25,ప్రభాతవార్త : ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యం రవాణా చేసినా,అమ్మినా అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని సెబ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ఎస్ రవికుమార్ హెచ్చరించారు. గురువారం ఆలూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ ఆవరణం నందు వివిధ కేసులలో అక్రమంగా మద్యం రవాణా చేస్తూ పట్టుబడిన 8ద్విచక్ర వాహనాలకు ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ రవికుమార్ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించగా సదరు ద్విచక్ర వాహనాలకు ప్రభుత్వం వారి విలువ రూ.1,02,400లకు గాను వేలం పాటలో పాటదారులు రూ.1,52,500లకు దక్కించుకున్నారు. వాటికి జిఎస్‌టి రూ.27,450లతో కలిపి మొత్తం రూ.1,79,950లు ప్రభుత్వానికి సమకూరిందన్నారు. అలాగే 125కేసులలో పట్టుబడిన కర్ణాటక అక్రమ మద్యం 3145లీటర్లు,15లీటర్ల లిక్కర్,15లీటర్ల నాటుసారాను మొత్తం 3175లీటర్లను ఆలూరు నుండి మొలగవల్లి గ్రామానికి వెళ్లే రస్తాలో ధ్వంసం చేయడం జరిగింది. వీటివిలువ రూ.12లక్షల50వేలు ఉంటుందని ఎన్‌ఫోర్స్‌మెంట్ రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెబ్ సిఐ సోమశేఖర్,హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు, పిసిలు విజేయుడు,చంద్రన్న,రామలింగమ్మ,లక్ష్మీదేవిలు పాల్గొన్నారు.

యువత సన్మార్గంలో ముందుకు వెళ్లాలి - సీఐ గంటా సుబ్బారావు

బనగానపల్లెరూరల్, జూలై 25, ప్రభాతవార్త: నేటి ఆధునిక యుగంలో యువత ఎలాంటి చెడు అలవాట్లకు లోనుకాకుండా సత్ప్రవర్తనతో మెలిగి సన్మార్గంలో ముందుకు వెళ్లాలని బనగానపల్లె అర్బన్ సీఐ గంటా సుబ్బారావు పేర్కొనా ్నరు. అదే విధంగా యువత కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తద్వారా వారి కలలను సాకారం చేసుకోవాలన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు విద్యార్థులకు సామాజిక భద్రత అనే అంశం పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బనగానపల్లె అర్బన్ సీఐ గంటా సుబ్బారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదని తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. అలాగే విద్యార్థులు కష్టపడి క్రమశిక్షణతో చదువుకుంటే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఆయన తెలియజేశారు. అదే విధంగా తల్లిదండ్రుల, గురువుల గురించి వారి ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బాబునాథ్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వి.విజయకుమారి, అధ్యాపకులు డాక్టర్ సూర్యనారాయణరెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, డాక్టర్ సుధాకర్‌రెడ్డి, డాక్టర్ వసుంధరమ్మ, డాక్టర్ మహమ్మద్ గౌస్, డాక్టర్ రామకృష్ణ, నీతమ్మ, కౌసల్య, రామన్న, నాగతిమ్మయ్య, నాగరాజారెడ్డి, రవికుమార్, నారాయణ, నాగరాజు, షహీదా మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయింపు అభినందనీయం

కర్నూలు విద్య, జూలై 25, ప్రభాతవార్త: పార్లమెంటు సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక బడ్జెట్ కేటాయింపు అభినందనీయం అని బిజెపి మహిళామోర్చా కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గొండిపల్లె మాలతి అన్నారు. ఈమేరకు గురువారం నగరంలోని పాతబస్టాండ్ ఎస్ నాగప్ప వీధిలో బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గొండిపల్లె మాలతీ అధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం అంధకారంలో పడిందన్నారు. పెరిగిన పన్నులతో ప్రజల అభివృద్ధికి అటంకం కలిగిందన్నారు. గత ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వల్ల రాష్ట్రాభివృద్ధితో పాటు మహిళలకు పెద్దపీట వేస్తు 33 శాతం రిజర్వేషన్ ద్వారా మహిళలకు రూ.10 లక్షల నుండి రూ.20 పెంపుదల చేయడం హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు ఎన్ సుజాత, జిల్లా కార్యదర్శి ఉర్మిల, జిల్లా కోశాధికారి శారద, మహిళలు శ్రీలక్ష్మీ, గాయత్రి, ఎస్ భారతి, ఎస్‌పి వినిత, బి సుభద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా పడి వ్యక్తి మృతి

దేవనకొండ,జూలై 25,ప్రభాతవార్త : ఆటో బోల్తా పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని కరివేముల గ్రామ సమీపాన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా వున్నాయి. తెర్నేకల్ గ్రామానికి చెందిన కళ్ల శ్రీరాములు(42) 24 రాత్రి కరివేముల నుండి తెర్నేకల్‌కు తనకున్న సొంత ఏపి21టిడబ్ల్యు 0553నంబరు గల ఆటోలో వెళుతుండగా రోడ్డు మద్యలో గుంత ఉండడంతో గుంతను తప్పించబోయే క్రమంలో ఆటో బోల్తా పడింది. దీంతో కళ్ల శ్రీరాములుకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. రాత్రి ఇంటికి రాకపోవడంతో గురువారం ఉదయం రహదారి వెంట కుటుంబ సభ్యులు వెతకగా ఆటో బోల్తాపడి మృతిచెందినట్లు గుర్తించారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుడికి ఒక కుమార్తె ఉంది. ఈ మేరకు దేవనకొండ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వాసంతి తల్లిదండ్రులను పరమార్శించిన

ఏపి రాష్ట్ర బాలలహక్కుల కమీషన్ సభ్యులు

పగిడ్యాల, జూలై 25,ప్రభాతవార్త : నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం కొత్త ముచ్చుమర్రి పరిధిలోని కొత్త ఎల్లాలకి చెందిన వాసంతి (9)పై ముగ్గురు మైనర్ బాలురు లైంగికంగా దాడీచేసి హత్యచేసిన ఆచూకిలేకుండా చేసిన సంఘన రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. ఈనెల 7వతేదీన జరిగిన సంఘటనపై ప్రింట్‌మీడియా ఎలక్ట్రానిక్ మీడియాలో వార్తలు రావడంతో చైల్డ్‌హుడ్ కమీషన్ కేసును సుమోటాగా స్వీకరించడం జరిగిందనీ ఏపి రాష్ట్ర బాలలహక్కుల కమీషన్ సభ్యులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. గురువారం కేసుకు సంబంధించి పూర్వపరాలు పరిశీలించేందుకు కొత్త ఎల్లాల గ్రామమాన్ని సందర్శించి వాసంతి తల్లిదండ్రులు సంగెం మద్దిలేటి, సుజాతతో మాట్లాడారు. ఈ సందర్భగా కమీషన్ సభ్యులు మాట్లాడుతూ వాసంతి తల్లిదండ్రులకు మనో ధైర్యాన్ని కల్పించేందుకు వచ్చామన్నారు.డిఎస్పీ శ్రీనివాసరావు, సిఐ ప్రకాష్‌కుమార్, ఎస్‌ఐ గంగయ్యతో కలిసి ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం కాలువ ప్రాంతం పరిశీలించామనన్నా ్నరు. వాసంతి తల్లిద ండ్రలద్వారా సంఘటనకు సంబంధించిన సమాచారం తెలుసుకున్నామన్నారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం కాలువ ఆప్రాంతానికి ప్రత్యేకంగా చైల్డ్‌వేల్ఫేర్ కమిటీ డిసిపిఓ, సిడిపిఓ ఎపి ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందంతో కలిసిబోటులో నదిలో పర్యటించామన్నారు. సంఘటన జరినప్పుడు కొంతమేరకు నీళ్ల తక్కువగా ఉన్నాయనీ ఇప్పుడు ఎటుచూసినా నీళ్ల కనిపిస్తున్నాయనీ,అయినా ప్రతే ్యక బృందం ద్వారా ఉదయం నుండి సాయంత్రం వరకు శవం ఆచూకికోసం పర్యవేస్తున్నారన్నారు.రాష్ట్రప్రభుత్వం ఈసంఘటనపై సీరియస్‌గా వుందనీ,హోంమంత్రి ఎ.అనిత , ఉమెన్‌వేల్ఫేర్ మంత్రి సధ్య,డిజిపి, డిఐజి ఎస్పీసంబంధిత శాఖలు నిరంతరంగా పర్యవేక్షణచేస్తూ వాసంతి ఆచూకికోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చట్టప్రకారం వాసంతి కేసులో సంబందం ఉన్న వారు వాళ్లలో 18సంవత్సరాల లోపు వున్నముగ్గురుని తేలిందన్నారు. వాళ్ళను స్పెషల్‌హోం అబ్జర్వేషన్ హోంలో పెట్టడంతోపాటు విచారణలో వున్నారనీ, మేజర్ ఉన్నవారిపై చర్యలు తీసుకుని కేసులో పాల్గొన్న వారందరిపై చట్టప్రకారం చర్యలు తీసుకొనేవిధంగాఏపి రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు అవగాహనకల్పించేవిషయంపై జిల్లా కలెక్టర , జిల్లా ఎస్పీలను కలుస్తామన్నారు. చిన్నపిల్లలకు గుడ్ బ్యాక్ టచ్చింగ్ గురించి చెప్పడంతోపాటు చట్టాలపై అవగాహనతోపాటు ఈ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చిన్ననాటినుండి ఎలా ఎదుర్కొవాలో తెలియజేయవలసిన బాధ్యత ఎంతైనావుందనీ ఏపి రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ సభ్యులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ శారద, సిడబ్ల్యూసి చైర్‌పర్సన్ జుబేదాబేగం, ఆత్మకూరు డిఎస్పీ శ్రీనివాసరావు, నందికొట్కూరు రూరల్ సిఐ ప్రకాష్‌కుమార్, ఎస్‌ఐ గంగయ్య, సిడిపిఓ కోటేశ్వరమ్మ, సూపర్‌వైజర్ శేషమ్మ, అంగన్వాడీ టీచర్ కర్నిబీ తదితరులు పాల్గొన్నారు.

సమగ్రంగా విచారణ జరిపి నిందితులను శిక్షించాలి

- పిల్లల్లో నేరప్రవృత్తి రావడం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభత్వం తీసుకొచ్చిన విద్యావిధానం
- సెల్‌ఫోన్‌లో వస్తున్న పోర్నోవీడియోలు రాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధించాలి
- వాసంతి సంఘటనలో సాక్షాదారాలతో సమగ్రంగా విచారణ జరిపి నిందితులను శిక్షించాలి
- ఏపి రాష్ట్ర పౌరహక్కుల సంఘం డిమాండ్

పగిడ్యాల, జూలై 25,ప్రభాతవార్త : పిల్లలలో నేరప్రవృత్తి రావడానికి మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకుని వచ్చిన విద్యావిధానం కారణమనీ ఏపి రాష్ట్రపౌరహక్కుల సంఘం రాష్ట్రసహాయ కార్యదర్శి సి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి ఎస్.అల్లాబకాష్ అన్నారు. పగిడ్యాల మండలం కొత్త ముచ్చుమర్రి పరిధిలోని కొత్త ఎల్లాల కు చెందిన వాసంతి (9)ని లైంగికంగా దాడీచేసి హత్యచేసి శవం ఆచూకిలేకుండా చేసిన సంఘటనపై గురువారం ఆసంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్నిపరమార్శించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఈసంఘటన జరగడం దురదుష్టకరమనీ పిల్లలలో నేరప్రవృత్తికి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యావిదానం ప్రధాన కారణమన్నారు. జగనేమో విద్యావిధానంలో సమూలమైన మార్పులు తెస్తాననిచెప్పాడగానీ 6వతరగతి నుండి 10వతరగతి పిల్లలు అందరు వాడే సెల్‌ఫోన్ కన్నా పెద్దగా ఉన్నాయి ట్యాబ్‌లు అన్నారు. అందులో సిమ్‌కార్డు వుంటుంది విద్యావిషయాలు రావు ఫోర్నోవీడియోలు ఆశ్లీలచిత్రాలతోపాటు అన్నీవస్తాయన్నారు. ట్యాబ్‌లు ఇళ్లకు ఇస్తున్నారు వాటిని తల్లిదండ్రులు చూస్తున్నారు పిల్లలు కూడా చేస్తున్నారన్నారు. వాస్తవంగా సోషల్‌మీడియా వినియోగించడం ఒకరకమైతే రూ. 10వేలు, రూ.15వేలు పెట్టి చిన్న పిల్లలకు సెల్‌ఫోన్ కొన ఇవ్వకపోవచ్చుకానీ ప్రభుత్వమే వారికి దాదాపు రూ. 30వేలు ఖరీదు చేసే ట్యాబ్ ఇచ్చిరన్నారు. పాఠాలు వేచ్చేవి లేదుకానీ ట్యాబ్‌ను ఓపన్‌చేస్తే అన్నిరకాలు వస్తాయనీ నేరం ఏలా చేయాలి, చేసిన నేరం ఏలా కప్పిపుచ్చుకోవాలి ఏలా చెయ్యాలనీ అన్నీ వస్తాయన్నారు.అమెరికా వంటి దేశాల్లో 13సంవత్సరాల పిల్లలు తుపాకులతో కాల్చి చంపుకుంటారో నేరప్రవృత్తి వుందో అంతకన్నా నేరప్రవృత్తికలోకి కొత్త విధ్యావిధానంలో నేర ప్రవృత్తిని జగన్మోహన్‌రెడ్డి తీసుకుని వచ్చారన్నారు. ఇది దుర్మార్గము ఇలానే కొనసాగితే నేర ప్రవృత్తి పిల్లలలో పెరుగుతుందన్నారు.మేము ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నామనీ పిల్లలకు పాఠాలు చెపుతున్నప్పుడు వాళ్లు ట్యాబ్ ఆన్‌చేసుకుని చూస్తున్నారనీ, ట్యాబ్‌లవల్ల దుర్మార్గమైన పరిస్థితి నెలకొందన్నారు. దీనికి కారణం విద్యావ్యవస్థ ఒక కారణం పిల్లలు తప్పులు చేస్తే వాస్తవంగా తల్లిదండ్రులదే తప్పు పిల్లలను మంచి వాళ్లనుగా మార్చవచ్చు అయితే ఇక్కడ పిల్లలు తప్పులు చేస్తే తల్లిదండ్రులు నేరం కప్పిపుచేందుకు నేరం చేశారన్నారు. వాసంతి సంఘటనపై సమగ్రవిచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలనీ ఏపి రాష్ట్ర పౌరహక్కుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి అల్లాబకాష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.కరీంభాష, కెఎన్‌పిఎస్ రాష్ట్రప్రధానకార్యదర్శి సుబ్బరాయుడు, న్యాయవాది ఇనాయతుల్లా పాల్గొన్నారు.

ఆటోనగర్ ఏర్పాటుకు నిధులు ఇవ్వండి

:- ఎమ్మెల్యే పార్థసారథి

ఆదోని,జూలై 25,ప్రభాతవార్త : పట్టణంలో ఆటోనగర్ ఏర్పాటుకు సహకారం అందించి నిధులు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అభిషిత్ కిషోర్‌ని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి కోరారు. గురువారం మంగళగిరిలో ఏపిఐఐసి కార్యాలయంలో ఎండి అభిషిత్ కిషోర్‌ని ఎమ్మెల్యే పార్థసారథి కలిసి పట్టణంలో ఆటోనగర్ ఆవశ్యకత గురించి వివరించారు. పట్టణంలో సుమారు 10వేల మంది వాహనాలను మరమత్తులు చేసే కార్మికులు ఉన్నారని వారి తక్షణ అవసరం కోసం ప్రభుత్వం పెద్దపీఠ వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో వాహన మరమత్తులదారులు ఏపిఐఐసికి రూ.33లక్షలు వీరి వాటాగా కూడా చెల్లించినట్లు గుర్తు చేశారు. ఆటోనగర్ ఏర్పాటు కొరకు పట్టణంలో స్థల సేకరణ చేసి వారి సంక్షేమానికి పాటుపడాలని కోరారు.

వైద్యవిద్యార్థులు సబ్జెక్టును విశ్లేషన చేసి సమర్థవంతంగా సెమినార్లు నిర్వహించాలి

కర్నూలు హాస్పిటల్, జూలై 25, ప్రభాతవార్త: పీజీ వైద్యవిద్యార్థులు సబ్జెక్టును విశ్లేషన చేసి సమర్థవంతంగా సెమినార్లు నిర్వహించాలని అప్పుడే వైద్యవిద్యలో మంచి పట్టుసాధిస్తారని అడిషనల్ డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ కెఎంసి ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మ పేర్కొన్నారు. అదేవిధంగా కళాశాలలోని అన్ని విభాగాలలో సిబ్బంది హాజరు కూడ పూర్తిస్థాయిలో ఉండాలన్నారు. గురువారం మెడికల్ కళాశాలలోని మైక్రోబయాలజీ, బయో కెమిస్ట్రి విభాగాలను పరిశీలించారు. ఈసందర్భంగా సదరు విభాగాల్లో ప్రొఫెసర్లు అసోసియేట్స్ అసిస్టెంట్స్ ఎస్సార్లు, పీజీల మరియు సిబ్బంది హాజరు పట్టిని తనిఖీ చేశారు. హాస్పిటల్‌లో పోస్టింగ్‌లో ఉన్న వారి హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మైక్రోబయాలజీ, బయో కెమిస్ట్రి విభాగాల్లో ఎల క్ట్రిక్, ప్లంబింగ్ సంబందించి పనులు ఉన్నాయని తెలపగా సదరు సిబ్బందికి వెంటనే పూర్తిచేయాలని అదేశించారు. అయా విభాగాల్లో సమస్యల గురించి హెచ్‌ఓడిలు డా.రేణుకా దేవి, డా.పద్మవిజశ్రీలను అడిగి తెలుసుకోవడం జరిగింది. మైక్రోబయాలజీ విభాగానికి మున్సిపల్ వాటర్‌సదుపాయం కొరకు ఎస్టిమేషన్స్ సిద్దం చేసి పనిపూర్తి అయ్యేలా చూడాలని ప్లంబర్‌కు సూచించడం జరిగింది. ఈకార్య క్రమంలో మైక్రోబయాలజీ, బయో కెమిస్ట్రి ప్రొఫెసర్లు డా.నాగజ్యోతి, డా.రూత్ లావణ్య, అసోసియేట్లు డా.మాధవి, డా.గాయత్రీ, డా.కుసుమ, అసిస్టెంట్‌లు డా.శిరిష, డా.హరిత, డా.రేఖ, డా.క్రిష్ణ, డా.మోహన్, డా.శరణ్య, డా.లక్ష్మన్న, డా.సోనియా, డా.వనజ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారులు రైల్వే ప్రాజెక్టులు,పరిశ్రమలభూసేకరణ పూర్తి చేయండి

నంద్యాల, జూలై 25,ప్రభాతవార్తప్రతినిధి : జిల్లాలో జాతీయ రహదారులు.రైల్వే ప్రాజెక్టులు పరిశ్రమలు ఇతరభూసేకరణకు సంబందించి ప్రతిపాదనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి రెవెను ్య అదికారులను అదేశించారు.గురువారము కలెక్టర్ చాంబరులో పెండింగులో ఉన్న భూసేకరణపై జేసి సి.విష్ణుచరణ్ తో కలిసి రెవెన్యు అదికారులతో సమీవేషము నిర్వహించారు. డిఆర్ఓ పద్మజ, అర్డిఓలు మల్లికార్జునరెడ్డి, యం.దాసు, అర్అ ండ్‌బి యస్ఈ శ్రీధరురెడ్డి నేషనలత హైవే పిడి గోవర్ధనరెడ్డి స్పెషల డిప్యూటి కలెక్టరుల తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ 340 సి ప్యాకేజి 4కింద జూపాడుబంగ్లా పాములపాడు, నందికోట్కూరు అత్మకూరు మండలాలు మీదుగా వెళ్లే రహదారి భూసేకరణకు సంబందించి 75.47 ఎకరాలు పెండింగులో ఉందని ఇందుకు సంబందించి తహశీలుదారుల నుండి క్లెయిమ్స్ తెప్పించుకుని నిశితంగా పంపాలని అర్డిఓలను అదేశించారు.167కెఒకటన ప్యాకేజీ కింద (నంద్యాలనుండి జమ్ములమడుగువరకు) నంద్యాల,గోస్పాడు, దొర్నిపాడు,కోవెలకుంట్ల, ఉయ్యాలవాడ, సంజామల మండలాల మీదుగా వెళ్లే రహదారి సంబందించి పెండింగులో ఉన్న అవార్డ్స్‌ను త్వరితగతిన పాస్ చేయాల్సిందిగా నేషనల హైవే అదికారులను అదేశించారు.167కెప్యాకేజీ 4కింద 5మండలాలు 22గ్రామాలకు చెందిన 177 ఎకరాలు క్లెయిమ్స్ పెండింగులో ఉన్నాయనిఇందుకు సంబందించి తహశీలుదారుల నుండి నివేదికలు తెప్పించుకుని సమర్పించాలని అర్డివోలను అదేశించారు167కె ప్యాకేజీ-5 కింద నల్లకాలువ నుండి వెలుగోడు వరకు 3 ఎ ప్రతిపాదనలను ఎపి అర్డిసి కార్యనిర్వహణ అదికారి నుండి ప్రతిపాదనులు తెప్పించుకోవాలని భూసేకరణఅదికారులను అదేశించారు. రోడ్డు భవనములకు సంబందించి రహదారుల విస్తరణ, రైల్వే ప్రాజెక్టుఉ సిమెంటు పరిశ్రమలుఅంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల ఇన్‌ోపస్టక్చరు డెవలప్మమెంటు కార్పరేషన్ చుక్కల భూములు అన్యాక్రాంతభూములు తదితరాలకు సంబందించిన ప్రతిపాదనలు నివేదికలను త్వరితగతిన పూర్తి చేయాలని రెవెన్యు అదికారులు అర్డివోలనుకలెక్టరు అదేశించారు,.

బిన్నత్వంలో ఏకత్వం భావాన్ని పెంపొందించడానికి ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు

హొళగుంద,జూలై 25,ప్రభాతవార్త : విద్యార్థులలో బిన్నత్వంలో ఏకత్వం భావాన్ని పెంపొందించడానికి ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల చైర్మన్ భీమలింగ,హెచ్‌ఎం శేషాద్రిలు అన్నారు. గురువారం మండల పరిధిలోని వందవాగిలి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత కన్నడ పాఠశాలలో శిక్ష సప్తహా కార్యక్రమంలో నాల్గవ రోజు సాంస్కృతిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంస్కృతిక దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు పాటలు,ఫ్యాన్సీ డ్రెస్,నృత్య ప్రదర్శన,నాటికల పోటీలు నిర్వహించామన్నారు. విద్యార్థుల్లో భిన్నత్వంలో ఏకత్వాన్ని పెంపొందించేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వాతంత్య్ర సమరయోధుల వేషాధారణలు వేశారు. పాఠశాల ఉపాధ్యాయులు ఈరన్న,జంబునాథ్,కలాంభాష,సుమిత్ర,విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు పాల్గొన్నారు.